తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, జులై 16, 2025 | సంపుటి-1 సంచిక-216 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily

## ఆందోల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్, హెల్త్ కేర్ హబ్ గా మారుస్తా
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా
- పలు పాఠశాలలు కళాశాలలు పరిశీలించిన మంత్రి
- అందోల్ జోగిపేట జాతీయ రహదారి విస్తరణ పనులు పరిశీలించిన

2





# కాంగ్రెస్ నేత కాల్చివేత!

## ఎస్సీ సెల్ కార్యదర్శి అనిల్ హత్య





## హంతకులను త్వరలో పట్టుకుంటాం!

- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

వివరాలు 3లో

- భూ వివాదాలే కారణమా ?
- ఘటనా స్థలంలో నాలుగు బుల్లెట్లు
- మృతుని చేతిపై ఉన్న ఫోన్ నెంబర్ ఎవరిది ?
- సుపారీతోనే హత్య చేయించారా ?
- నిందితుల కోసం పోలీసు బృందాలు
- అన్ని కోణాల్లో సమగ్ర విచారణ : ఎస్పీ శ్రీనివాస్ రావు



మెదక్ జిల్లాలో దారుణం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు, దళిత నేతను గుర్తు తెలియని దుండగులు కాల్చివేసి హత్య చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న మరెల్లి అనిల్ కుమార్ (29) హత్య జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. సోమవారం నాడు రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కొల్చారం మండలం వరిగుంతం గ్రామ శివారులోని సబ్‌స్టేషన్ వద్ద కాపుకాసి హత్యచేశారు. ముందుగా రోడ్డు ప్రమాదంగా భావించిన పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించగా నాలుగు బుల్లెట్లు గుర్తించారు. సంఘటన స్థలం నుంచి అనిల్ ను ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడు. మృతుని స్వస్థలం కొల్చారం మండలం పైతర గ్రామం. సోమవారం పార్టీ పనులపై హైదరాబాద్ లోని గాంధీ భవన్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ఇంటికి వెళ్లే మార్గంలో వరిగుంతం సబ్ స్టేషన్ సమీపంలో హత్యకు గురయ్యాడు. ఘటన స్థలంలో తుపాకీ గుండ్లు లభ్యం కావడంతో జిల్లా పోలీసులు లోతైన దర్యాప్తును ప్రారంభించి అనిల్ హత్యకు గురయ్యాడని నిర్ధారణకు వచ్చారు.

మెదక్ ప్రతినిధి / కొల్చారం (సిరి న్యూస్)

## ముళ్ల పొదలు తొలగింపు

సిరి కథనానికి స్పందించిన అధికారులు




2




## చెత్తాచెదారం తొలగింపు

సిరి కథనానికి స్పందించిన అధికారులు




4



## మెనూ పాటించాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- నాసిరకం ఆహార పదార్థాలు వండడం పై ఆగ్రహం
- పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
- హత్నూర గురుకుల పాఠశాల తనిఖీ
- సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

4

## మహిళల రక్షణకు పెద్దపీట

- న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతం చేయాలి
- మిషన్ వాత్సల్య ద్వారా బాలల సంక్షేమం, దత్తత ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య

4



# అందోల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



- నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్, హెల్త్ కేర్ హబ్ గా మారుస్తా
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా
- పలు పాఠశాలలు కళాశాలలు పరిశీలించిన మంత్రి
- అందోల్ జోగిపేట జాతీయ రహదారి విస్తరణ పనులు పరిశీలించిన

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 15 (సిరి న్యూస్):** అందోల్ నియోజకవర్గం ను ఎడ్యుకేషన్ హబ్ , హెల్త్ కేర్ హబ్ గా మార్చనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళ వారం నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్ మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భముగా పలు ప్రభుత్వ విద్యాసంస్థలు, నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు. సందర్భముగా మంత్రి మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గాన్నిరాష్ట్రంలో ప్రత్యేక ఎడ్యుకేషన్ హబ్ గా మార్చనున్నట్లు తెలిపారు. అన్నిరంగాలలో అభివృద్ధి చేసి, విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రాజెక్టులు చేపట్టినట్టు మంత్రి తెలిపారు. ఆందోల్ నియోజకవర్గంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ పాఠశాల ను మంత్రి సందర్శించారు. ఈ పాఠశాలలో సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన ఆధునిక డిజిటల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ బ్లాక్, విద్యార్థుల కోసం అందిస్తున్న భోజన మెనూ మొదలైన వసతులను సమీక్షించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలలు , ప్రైవేటు స్కూళ్లకంటే మెరుగైన మౌలిక వసతులతో ముందున్నాయి. విద్యార్థులు క్వాలిటీ విద్యనూ, పోషకాహారాన్నీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అంతేకాక, నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను అందించేందుకు చర్యలు చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. ప్రతి పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్ ఫెసిలిటీలు, కంప్యూటర్ విద్య, సైంటిఫిక్ ల్యాబ్స్ వంటివి అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి వివరించారు. అనంతరం ఆందోల్ పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ పనులను, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇతర వసతుల మంత్రి స్వయంగా పరిశీలించారు. సామాజిక అవసరాలను తీర్చేలా నర్సింగ్ విద్యార్థులకు అత్యాధునిక వసతులు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. వేగంగా నిర్మాణం పూర్తి చేసి, త్వరలోనే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీని కూడా మంత్రి సందర్శించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ల్యాబ్‌లు, తరగతి గదుల నిర్వహణ లను పరిశీలించి, మెరుగుదలపై సూచనలు ఇచ్చారు. మహిళా విద్యను ప్రోత్సహించేందుకు ఈ పాలిటెక్నిక్ కాలేజీ కీలక పాత్ర పోషించనుందని మంత్రి వివరించారు. పర్యటనలో భాగంగా నాందేడ్ జాతీయ రహదారి నుండి జోగిపేట-ఆందోల్ వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారి పనులు పరిశీలించారు. అందోల్ ఫ్లైఓవర్ నుండి జోగిపేట పట్టణానికి చేరుకునే ప్రధాన మార్గంగా అభివృద్ధి చేస్తున్న ఈ రహదారి ప్రజలకు మెరుగైన రవాణా మౌలిక వసతులు అందించనుందన్నారు. రోడ్డు విస్తరణతో ఆర్థిక కార్యకలాపాలు వేగంగా జరుగుతాయి. ప్రజల రాకపోకలకు సౌలభ్యం కలుగుతుంది. అందుకే ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి, అని మంత్రి నేషనల్ హైవే అథారిటీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.










# ముళ్ల పొదలు తొలగింపు

సిరి ఎఫెక్ట్..సిరి ఎఫెక్ట్
సిరి ఎఫెక్ట్
సిరి ఎఫెక్ట్..సిరి ఎఫెక్ట్



## సిరి కథనానికి స్పందించిన అధికారులు

**గుమ్మడిదల జులై 14 (సిరి న్యూస్ )** వైకుంఠ ధామం చుట్టూ ఉన్న ముళ్ళ పొదలను మున్సిపల్ శాఖ అధికారులు తొలగించారు. సిరి డిజిటల్ న్యూస్ దినపత్రికలో ముళ్ళ పొదల మధ్య వైకుంఠ ధామాలు అనే కథనాన్ని ప్రచురించడం జరిగిన విషయం విధితమే. అన్నారం గ్రామంలోని వైకుంఠ ధామం వద్ద స్నానాల గదులు, వాటర్ ట్యాంకుల వద్ద చెట్ల పొదలతో నిండిపోయి ఉన్నది. ఈ విషయమై సిరి న్యూస్ డిజిటల్ దినపత్రికలో ప్రచురించడం జరిగినది. గుమ్మడిదల పురపాలక సంఘం అధికారులు స్పందించి ముళ్ళ పొదలను సిబ్బంది చేత తొలగించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యను దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ దశరథ తెలిపారు.


సిరి

- స్నానాల గదులు, మంచినీటి ట్యాంకులు నిరుపయోగం
- లక్షలు పెట్టి నిర్మాణం
- వినియోగంలో లేక నిరుపయోగం
- అధికారులు స్పందిస్తే అందరికీ అవకాశం

ముళ్ల పొదల మధ్య వైకుంఠ ధామాలు

(సిరి న్యూస్ గుమ్మడిదల ) వైకుంఠ దామాల వద్ద ఏర్పాటు చేసిన స్నానాల గదులు, మంచినీటి ట్యాంకులు ముళ్ళ పొదల మధ్య నిండిపోయినాయి. లక్షలు పెట్టి నిర్మాణం చేపట్టిన నిరుపయోగంగా మారినాయి. వాటిని పట్టించుకునే వారే లేక లక్షల్లో ప్రజాధనం వృధా అయిపోయింది. వినియోగంలోకి తెస్తే ఎంతోమందికి మేలు కలుగుతుంది. ఇలా మండలంలోని ప్రతి వైకుంఠధామాల పరిస్థితి ఇలా మారింది. లక్షల రూపాయలు పెట్టి నిర్మాణం చేపట్టిన వైకుంఠ దామాల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారింది. అక్కడ ఏర్పాటుచేసిన గదులు, మంచినీటి ట్యాంకులు, బోరు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. వీటి నిర్వహణ బాధ్యత ఎవరిది. ఎవరికోసం ఏర్పాటు చేశారు. ఎందుకోసం ఉన్నాయి అన్న కోణంలో ఆలోచిస్తే ఎక్కడి నుంచో బతుకుదెరువు కోసం వచ్చిన వారికి భూమిలేని వారికి దహన కార్యక్రమం చేయలేని వారికి ఈ వైకుంఠధామాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. వాటిని పట్టించుకునే అధికారులే కరువయ్యారు. ప్రస్తుతం గుమ్మడిదల మండలంలో ప్రతి గ్రామంలో వైకుంఠధామాలను ఏర్పాటు చేశారు కానీ వాటి నిర్వహణ బాధితులను మరిచిపోయారు. మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు గ్రామపంచాయతీల పరిధిలో పంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకుని సరైన తీరులు వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

అన్నారంలో చెట్ల పొదలతో కమ్మేసిన స్నానాలు గదులు

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం గ్రామంలోని వైకుంఠ దామం వద్ద దహన కార్యక్రమాల అనంతరం స్నానాలు చేసిన తరువాత బట్టలు మార్చుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన గదులు చెట్ల పొదల మధ్య నిండిపోయినాయి. అదేవిధంగా రెండు మినీ ట్యాంకులను ఏర్పాటు చేసిన వాటి అనవాలే లేకుండా ఉన్నాయి. అక్కడికి వచ్చే వారికోసం సిమెంట్ కుర్చీలను తీసుకువచ్చినప్పటికీ చెట్ల పొదల మధ్యలో వదిలేశారు. అవి ఏర్పాటు చేస్తే ఎంతోమందికి కూర్చునే భాగ్యం లభిస్తుంది. ఈ విషయమై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని వాటిని వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# 17న మేఘా జాబ్ మేళా

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 15 (సిరి న్యూస్) :** తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో టీఎస్ కేసి, ప్లేస్మెంట్ సెల్ మరియు ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో వివిధ కంపెనీల సమన్వయంతో మెగా జాబ్ మేళాను ఈనెల 17వ తేదీన నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఉద్దేశంతో ఈ కళాశాలలో డిగ్రీ, పీజీ చేసిన విద్యార్థుల సౌకర్యార్థమై 20 కి పైగా కంపెనీల సహకారముతో ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నామని, అర్హులైన అభ్యర్థులు తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు మూడు జిరాక్స్ సెట్ ,3 ఫోటోలతో 17 జులై 2025 నాడు 10 గంటలకు కళాశాలలో జరిగే జాబ్ మేళాకు హాజరు కావాలని తెలిపినారు. ఈ జాబ్ మేళాలో మ్యాజిక్ బస్సు, ఎం.ఎస్.ఎన్ లాబరేటరీ, ఐ ప్రాసెస్, క్యైటెక్, కాగ్నిజెంట్ , శ్రీరామ్ చిట్స్, హోమర్ లేబరేటరీస్, హై స్క్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి 20 కంపెనీలు మరియు సంస్థలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని, ఇంటర్మీడియట్ నుండి ఉన్నత విద్యార్హతలు కలిగిన అభ్యర్థులందరూ ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చునని తెలిపినారు. ఏవైనా సందేహాలు ఉంటే 9441069020 నంబర్ ను సంప్రదించాలని కోరినారు.



# కాంగ్రెస్ నేత కాల్చివేత!

## ఎస్సీ సెల్ కార్యదర్శి అనిల్ హత్య



- భూ వివాదాలే కారణమా ?
- ఘటనా స్థలంలో నాలుగు బుల్లెట్లు
- మృతుని చేతిపై ఉన్న ఫోన్ నెంబర్ ఎవరిది ?
- సుపారీతోనే హత్య చేయించారా ?
- నిందితుల కోసం పోలీసు బృందాలు
- అన్ని కోణాల్లో సమగ్ర విచారణ : ఎస్పీ శ్రీనివాస్ రావు

మెదక్ ప్రతినిధి / కొల్చారం, జులై 15(సిరి న్యూస్): మెదక్ జిల్లాలో దారుణం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు, దళిత నేతను గుర్తు తెలియని దుండగులు కాల్చివేసి హత్య చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న మరెల్లి అనిల్ కుమార్ (29) హత్య జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. సోమవారం నాడు రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కొల్చారం మండలం వరిగుంతం గ్రామ శివారులోని సబ్‌స్టేషన్ వద్ద కావుకాసి హత్యచేశారు. ముందుగా రోడ్డు ప్రమాదంగా భావించిన పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించగా నాలుగు బుల్లెట్లు గుర్తించారు. సంఘటన స్థలం నుంచి అనిల్ ను ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడు. మృతుని స్వస్థలం కొల్చారం మండలం పైతర గ్రామం. సోమవారం పార్టీ పనులపై హైదరాబాద్ లోని గాంధీ భవన్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ఇంటికి వెళ్లే మార్గంలో వరిగుంతం సబ్ స్టేషన్ సమీపంలో హత్యకు గురయ్యాడు. ఘటన స్థలంలో తుపాకీ గుండ్లు లభ్యం కావడంతో జిల్లా పోలీసులు లోతైన దర్యాప్తును ప్రారంభించి అనిల్ హత్యకు గురయ్యాడని నిర్ధారణకు వచ్చారు.

### భూ వివాదాలే కారణమా ?

మృతుడు అనిల్ కుమార్ కు ఆంధ్రప్రదేశ్ కు చెందిన కడవ జిల్లాలోని ఒక ఎమ్మెల్యేతో భూ వివాదాలు ఉన్నాయని, అందులో దాదాపు రూ.80 లక్షలతో పాటు బెంజి కారును కూడా ఎమ్మెల్యే వద్ద నుంచి తెచ్చాడనే ప్రచారం సాగుతోంది. అంతేకాకుండా మృతుడు అనిల్ కు హైదరాబాద్లోని పలు రియల్టర్లతో భూ వివాదాలు ఉన్నట్లు తెలిపారు. అందులో నానక్ రాం గూడాకు చెందిన ఆరు గుంటల భూమిలో సమస్య తీవ్రతరంగా ఉన్నట్లు మృతుని తాలూకు బంధువులు వెల్లడించారు. జిల్లాలోనే సంచలనం రేపిన ఈ హత్యకేసును పోలీసులు సవాల్ గా తీసుకొని నిందితుల కోసం బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ హత్య సుఫారి హత్యగా భావించి ఆ కోణంలో కూడా దర్యాప్తు జరుపుతున్నామని, ముందుగా హత్య కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. మంగళవారం ఉదయం సంఘటన స్థలాన్ని మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్రెడ్డి సందర్శించి హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమితం తరలించడంతో పాటు ఫోరెన్సిక్ నిపుణులను కూడా రప్పించి హత్యకు గల కారణాలపై ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు వైద్యుల నివేదిక అనంతరం పోలీసులు వెల్లడిస్తారని అన్నారు. దళిత సంఘాలు ఈ హత్యను పూర్తి స్థాయిలో ఖండిస్తూ దళితులపై జరుగుతున్న దుర్గటనలపై పోలీసులు పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరపాలని కోరుతూ హంతకులను వెంటనే అరెస్టు చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.





# హంతకులను త్వరలో పట్టుకుంటాం!

- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

కొల్చారం, జూలై 15(సిరిన్యూస్): కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి హైదరాబాద్ గాంధీ భవన్ వెళ్ళి తిరిగి గ్రామానికి వస్తున్న క్రమంలో సోమవారం నాడు రాత్రి గుర్తుతెలియని దుండగులు త్రీ టు రివాల్వర్‌తో కాల్చి చంపినట్లు మెదక్ ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సంఘటన స్థలాన్నిమల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. మృతుడు అనిల్ శరీరంలోకి నాలుగు తూటాలు వెళ్లినట్లు, త్వరలోనే నిందితులను పట్టుకుని అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. రియల్ వ్యాపారంలో పెరిగిన కక్షల కారణంగా ఈ హత్య చేశారా, లేక ఏదైనా రాజకీయ కోణం ఉందా అనే అంశాలతో సమగ్ర విచారణ జరిపిస్తున్నట్లు తెలిపారు. కాగా తన కొడుకును రియల్ వ్యాపారులే పొట్టన పెట్టుకున్నారని మృతుడు అనిల్ తల్లి ఈశవ్వ కన్నీరుమున్నీరైంది.

### అండగా ఉంటాం

అనిల్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినీ రెడ్డి, రాష్ట్ర నాయకుడు రవీందర్‌రెడ్డి తెలిపారు. అనిల్ హత్యకు గురయ్యాడని తెలిసినప్పటి నుండి మంగళవారం సాయంత్రం వరకు మెదక్ లోనే పోస్టుమార్టం జరిగే వరకు ఇక్కడే ఉన్నారు. బుధవారం అంతక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

### పైతరలో విషాదఛాయలు..

కాంగ్రెస్ పార్టీ దళిత నేత అనిల్ హత్యకు గురైన విషయం తెలుసుకొని పైతర గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. పార్టీలో చురుకైన నేతగా, దళిత నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుంటున్న తరుణంలో దారుణంగా హత్యకు గురవడంతో పలువురు కన్నీటి పర్యంతమయ్యారు.

# మహిళల రక్షణకు పెద్దపీట

- న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతం చేయాలి
- మిషన్ వాత్సల్య ద్వారా బాలల సంక్షేమం, దత్తత ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 15 (సిరి న్యూస్):**సంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలు, శిశువులు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న సేవలపై అవగాహన పెంచుతూ సౌండ్ లైబ్రరీ వంటి వినూత్న కార్యక్రమాలపై సమీక్ష, అలాగే సఖి కేంద్రం ద్వారా మహిళల హక్కుల పరిరక్షణ, జిల్లా మహిళా సాధికారత ద్వారా జరుగుతున్న కార్యక్రమ సేవలు, నైతిక, న్యాయ సహాయ సేవలపై కార్యాచరణ ప్రణాళికలను పునః సమీక్షించారు. ఈ సందర్భముగా జిల్లా వ్యాప్తంగా ఐసిడిఎస్ ద్వారా పూర్వ ప్రాథమిక విద్య, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహార సేవల అమలును సమీక్షించారు. అలాగే, మిషన్ వాత్సల్య పథకం ద్వారా పిల్లలకు ఇవ్వబడే స్పాన్సర్‌షిప్స్, దత్తత, బాలసదనాలు, శిశురక్షణ కేంద్రాల నిర్వహణపై వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లా మహిళ సాధికారత, సఖి కేంద్రాల ద్వారా బాధిత మహిళలకు న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతంగా చేయాలని సూచించారు . మిషన్ వాత్సల్య ద్వారా బాలల సంక్షేమం, దత్తత ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని తెలిపారు . అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆహారం, విద్య, ఆరోగ్య పరిరక్షణపై నిరంతర పర్యవేక్షణ జరపాలని పేర్కొన్నారు . దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న సేవలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సీడీపీఓలు చంద్రకళ, జయరామ్, ప్రియాంక, అంజమ్మ, సుజాత, డీసీపీఓ రత్నం, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సౌమ్య, జిల్లా మహిళ సాధికారత కోఆర్డినేటర్ పల్లవి, సఖి కేంద్రం కోఆర్డినేటర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.




# చెత్తాచెదారం తొలగింపు

- సిరి కథనానికి స్పందించిన అధికారులు

**రామాయంపేట జూలై 15 (సిరి న్యూస్)** సమస్యల వలయంలో మూడవ వార్డు.. అని సిరి పత్రికలో వచ్చిన కథనానికి స్పందన వచ్చింది. మున్సిపల్ అధికారులు స్పందించి మంగళవారం మూడవ వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగింది. మురికి కాలువలు తీయడంతో పాటు చెత్తాచెదారం, రోడ్లు శుభ్రం చేయించడం జరిగింది. అలాగే అవసరమైన చోట వీధి దీపాలు బిగించడం జరిగింది. దీంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించడానికి సహకరించిన సిరి పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

# మెనూ పాటించాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- నాసిరకం ఆహార పదార్థాలు వండడం పై అదనపు కలెక్టర్ ఆగ్రహం
- పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
- హత్నూర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తనిఖీ
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి ప్రతినిధి, హత్నూర, జులై 15 (సిరి న్యూస్)** : సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన హత్నూర లోని గురుకుల పాఠశాలను సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గురుకుల పాఠశాల లోనీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వసతి భోజనం మౌలిక వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని వంటగది, స్టోర్ రూమ్ , డైనింగ్ హాల్ను పరిశీలించారు.వసతి గృహంలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం నాసిరకంగా ఉండడంతో సంక్షేమ అధికారి మోహన్ నాయక్ పై అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం భోజనం నాణ్యత లోపించడం, గురుకుల పాఠశాల భవనం మరమ్మతులు చేపట్టకపోవడం పై అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన వస్తువులతో రుచికరమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సిబ్బందికి సూచించారు . వెంటనే గురుకుల పాఠశాల ఆవరణ పరిశుభ్రపరచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని , ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎనిమిది కిలోల ఎండు గంజాయి స్వాధీనం

**పటాన్ చెరు, జులై 15(సిరి న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కిలోల ఎండు గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. రామచంద్రాపురం ఎస్ఐలు రామకృష్ణ, యాదగిరి సిబ్బందితో కలిసి ఇక్రిసాట్ ఎదురుగా ఉన్న పారాగాన్ కంపెనీ వద్ద ఎండు గంజాయితో అనుమానస్పదంగా తిరుగుతున్న ఖురేషీ షబ్బీర్ అలీని అదుపులోకి తీసుకున్నారు. ఇతని నుంచి సుమారు ఎనిమిది కిలోల ఎండు గంజాయి, మొబైల్ ఫోన్ ను స్వాదీనం చేసుకున్నారు. ఇతనిది బీదర్ జిల్లా మన్నేఖలీ గ్రామం. గంజాయిని ఒరిస్సా నుంచి తీసుకొచ్చి ఇక్కడ అమ్మే వ్యక్తులకు ఖురేషీ సరఫరా చేస్తాడని పోలీసులు తెలిపారు. అతన్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. ఈ గంజాయి విలువ రూ.2లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు.

# పశు వైద్యానికి సుస్తి

**నారాయణఖేడ్ జూలై 15 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ పట్టణంలోని వెటర్నరీ హాస్పిటల్ ఏడిఏ ఆసుపత్రిలో పశువులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వైద్యం అందించవలసిన డాకర్రే స్థానికంగా లేకపోవడంతో ఇక్కడ ఇంకో డాక్టర్ పోస్ట్ కాళీ ఉండడగా మానూర్, మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ నేతాజీ కి ఇక్కడ ఇన్చార్జి ఇవ్వగా ఆయన కూడా ఎప్పుడు వస్తాడో తెలియని పరిస్థితి నెలకొంద అన్నారు. ఇక్కడ స్థానికంగా ఉండవలసిన ఏడీఏ డాక్టర్ మాత్రం నెలలో రెండు మూడు సార్లు చుట్టపు చూపుల వచ్చి వెళ్తుండడంతో పశువులను తీసుకుని హాస్పిటల్ కి వచ్చిన రైతులు, డాక్టర్లు లేకపోవడంతో మండిపడుతున్నారు. ఎంతో దూరం నుంచి ప్రయాసపడి కాలినడకన పశువులను తోలుకొని వచ్చే వరకు ఇక్కడ డాక్టర్ లేకపోవడంతో పశు పోషకులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడకు రాగానే పశువులకు చికిత్స అందించడానికి డాక్టర్ లేకపోవడంతో దిక్కులేని స్థితిలో అటెండర్లే తెలిసి తెలియని వైద్యం చేస్తు పంపిస్తున్నారని పశు పోషకులు బాధపడుతున్నారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో పశువులకు మంచి వైద్యం అందించాలని సదుద్దేశంతో ఆసుపత్రిని నిర్మిస్తే డాక్టర్లు మాత్రం దీన్ని నీరు కరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత




పెద్ద ఆసుపత్రిని నిర్మించి ఇందులో డాక్టర్ సమయపాలన పాటించకపోవడంతో ఉపయోగమేమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆసుపత్రి పైన.. పై అధికారులకు ఫిర్యాదు చేద్దామంటే ఎక్కడ చేయాలో తెలియడం లేదని రైతులకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు పశువులను తీసుకొని వచ్చిన డాక్టర్ మాత్రం అందుబాటులో ఉండడని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటెండర్ పశువులకు చికిత్స చేసి మందులు ఇవ్వకుండా బయటికి ప్రైవేట్ వెటర్నరీ మెడికల్ కు చిట్టి రాసి పంపిస్తున్నాడని రైతులు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో ఇంత పెద్ద ఆసుపత్రి ఉన్న కనీసం చిన్న టాబ్లెట్ కూడా ఇక్కడ లేదని ప్రైవేట్ లో తీసుకోవాలని ఉచిత సలహాలు ఇస్తు







న్నారని రైతులు మండిపడుతున్నారు. నియోజకవర్గ పరిధిలో 20 వెటర్నరీ ఆసుపత్రులు ఉండగా అందులో 10 ప్రైమరీ 10 సబ్ సెంటర్లు ఉన్నాయి. నారాయణఖేడ్ మండలంలో ప్రైమరీలు 2 సంజీవరావు పేట్, రుద్రారం, ఉప కేంద్రాలు సబ్ సెంటర్లు, 4 ర్యాకల్, హబ్బెంద, చాప్టకె, హనుమంతరావుపేట్ నాగల గిద్ద, మండల్ 2 నాగలిగిద్ద, కరస్ గుత్తిలో ప్రైమరీ వెటర్నరీలు ఉన్నాయి. మోర్గి,లో సబ్ సెంటర్ ఉంది. మనూర్ మండల్ లో 2 మానూర్,బోరంచ గ్రామంలో ప్రైమరీలున్నాయి. 3 సబ్ సెంటర్లు, ధన్వార్, బెల్లాపూర్, తోర్నాల్, సిర్గాపూర్ మండల కేంద్రంలో ప్రైమరీ, వాసర్ లో సబ్ సెంటర్, కల్హేర్ మండల కేంద్రంలో ప్రైమరీ ఆసుపత్రి ఉన్నాయి. నియోజకవర్గంలో ఇన్ని వెటర్నరీ ఆసుపత్రులు ఉన్న పశు పోషకులకు మాత్రం అందుబాటులో ఉండడం లేదని ఒకవేళ అందుబాటులో ఉన్న సరియైన మందులు లేక ప్రైవేటు కి చిట్టీలు రాసి పంపిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా పశు వైద్యం మాత్రం అందని ద్రాక్షలా మారిందని పశుపోషకులు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అక్కరకు రాని సంచార వాహనం

పశువులకు ఎప్పుడు అందుబాటులో ఉండి వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 1962 ఉచిత నెంబర్ను కేటాయించి సంచార వాహనాన్ని ప్రవేశపెట్టింది. కానీ అది ఏ మాత్రం పశు వైద్యానికి ఉపయోగపడటం లేదని పశు పోషకులు బాధపడుతున్నారు. ఎప్పుడు ఫోన్ చేసినా ఆ వాహనం రావడం లేదని వాపోతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సంచార పశు వైద్య వాహనం కేవలం ఒకటే ఉంది. నియోజకవర్గంలో 8 మండలాలు వందల్లో గ్రామాలు వేళల్లో పాడిగేదెలు లక్షల్లో గొర్లు మేకలు ఉండగా కేవలం ఒకే వాహనం మాత్రమే కేటాయించడంతో అది ఎప్పుడు ఎక్కడ ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంచార వైద్యం అందకపోగా మండల హెడ్ క్వాటర్లలో అందుబాటులో ఉన్న వైద్యులను సంప్రదించిన ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రాల్లో వైద్యులను నాలుగు సార్లు సంప్రదిస్తే ఒక్కసారి వస్తున్న పరిస్థితి పశువులను పరీక్షించి మందులు తమ వద్ద లేవని ప్రైవేట్ మెడికల్ షాపుల్లో తెచ్చుకోవాలంటూ చీటీ రాశి ఇవ్వడం పరిపాటిగా మారిందన్నారు. పశువులకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం సంచార వైద్య వాహనాలను ఏర్పాటు చేసినప్పటికీ సంబంధిత క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో వైద్యం అందడం లేదని పశు పోషకుల నుండి ఆరోపణాలు వినిపిస్తున్నాయి. నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని మనసుల్ పూర్,కు చెందిన రైతు నర్సింలు, మేకలు నెహ్రూ నగర్, కు చెందిన హమీద్, గేదెలను తీసుకొని నారాయణఖేడ్ పట్టణంలో ఉన్న ఆసుపత్రికి వెళ్ళగా డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో అటెండరే వచ్చి రానీ వైద్యం చేసి చీటీ రాశి ప్రైవేటులో మందులు తీసుకోవాలని పంపించాడని తెలిపారు.



# ఆఫ్ డేకే క్లోజ్!

## పశువుల ఆసుపత్రి సెంటర్ వైద్యుల ఇష్టారాజ్యం

**హత్నూర,జులై 15,(సిరి న్యూస్)** గ్రామా లలో పశువుల ఆసుపత్రిలో సిబ్బంది సాయంత్రం వరకు ఉండవలసింది పోయి మధ్యాహ్ననికే మూ తపడుతున్నటువంటి సంఘటనలు సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలో నెలకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. పశువుల ఆసుపత్రి సిబ్బంది ఉదయం 9 గంటలకు వచ్చి మధ్యాహ్ననికే తాళం వేసి వెళ్లిపోవడం జరుగుతుందని ఆరో పించారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్, హత్నూర, సిరిపురం, కాసాల, వడ్డేపల్లి, బోరపట్ల గ్రామంలో పశువుల ఆసుపత్రులు ఉన్నాయి. మంగళవారం దౌల్తాబాద్, హత్నూర ఆసుపత్రిని ఒకటి గంటల 30 నిమిషాల లోపే మూసి వేయడం జరిగింది .రోజు ఇదే సమస్య జరుగుతుందని స్థానిక పశువులు మేపే రైతులు పేర్కొన్నారు. వర్షాకాలంలో పశువులకు ప్రతి యేటా వచ్చే వ్యాధులు చిదపాడు రోగం, గాలికుంటు, గురక లాంటి వ్యాధులు వస్తుంటాయి. గొర్రెలకు ,మేకలకు నిమోనియా, గురక వ్యాధులు వంటి ఏదైనా సమస్య వస్తే అందుబాటులో ఉండవలసిన వైద్య సిబ్బంది ప్రసారం నామ మాత్రంగా సాగుతుంది. ఇలా మధ్యంతరంగా వెళ్లిపోవడం ద్వారా పశువులకు ఎక్కువగా అపాయం జరిగే, వ్యాధులతో మృతి చెందే అవకాశం ఉందని పశువులు మేపే రైతులు ఆరోపించారు. పశువులు ఎప్పుడు ఏ సమయంలో ఎ లాంటి సంఘటనలు జరుగుతాయో ఊహిం చలేనిది కాబట్టి పశువుల ఆసుపత్రి వైద్యులు అందుబాటులో ఉండకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువుల ఆసుపత్రిలో వైద్య సిబ్బంది సాయంత్రం వరకు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



# పదవీ విరమణ సహజం

- పదవి విరమణ పొందిన ఎస్ఐలను సత్కరించి, వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ.పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 15 (సిరి న్యూస్):** జూన్ 30న పదవి విరమణ పొందిన షేక్ షాబుద్దీన్, కే.మల్లయ్య ఎస్ఐ లను మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా సత్కరించి, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జూన్ 30 నిర్వహించవలసిన ఈ వీడ్కోలు సమావేశం సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా ఈ రోజు నిర్వహించుకోవడం జరుగుతుంది అన్నారు. షేక్ షాబుద్దీన్ (1983), కే.మల్లయ్య (1984) లో జిల్లా పోలీసు శాఖలో పోలీస్ కానిస్టేబుల్స్ గా నియామకమై గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో సాధారణ విధులతో పాటు, క్రైమ్ డ్యూటీ లను నిర్వహించడం జరిగింది. ఎన్నో విపత్కర పరిస్థితులలో తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ సర్వీస్ లో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. సబ్ఇన్స్పెక్టర్స్ గా పదోన్నతులు పొందడం జరిగింది అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని, రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం వారి కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాన్నారు. పోలీస్ శాఖ తరపున వారికి, వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందింస్తామ న్నారు. అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, వర్టికల్ డిఎస్పీ శ్రీనివాస రావ్, ఆర్.ఐ డానియల్ పాల్గొన్నారు.

## బీసీల మహా ధర్నాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




**సంగారెడ్డి, జులై 15 (సిరి న్యూస్):** హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో బీసీల మహా ధర్నాలో సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలని, అలాగే విద్య, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను అమలు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిక్షపతి, మామిళ్ళ రాజేందర్, పట్నం మాణిక్యం తదితరులు ఉన్నారు.

## కట్టమైసమ్మ ఆలయ హోండీ లెక్కింపు



**నారాయణఖేడ్ జూలై 15 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ పట్టణంలోని కట్ట మైసమ్మ ఆలయంలో మంగళవారం హుండీ ని లెక్కించారు. హుండీ ఆదాయం రూ. 1,25,850 లు వచ్చినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆషాఢ మాసం సందర్భంగా గత ఆదివారం బోనాల పండుగ కార్యక్రమం నిర్వహించగా, భక్తులు హుండీలో కానుకలు సమర్పించినట్లు చెప్పారు. ఇందులో ప్రభు యాదవ్, లైన్స్ క్లబ్ చైర్మన్ సాయి సంగమేశ్వర్, రవికుమార్, కిషన్ పంతులు ఉన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి జీతాలు పెంచాలి




**నారాయణఖేడ్ జూలై 15 (సిరి న్యూస్):** ఖేడ్ మున్సిపల్ డ్రైవర్స్ వాటర్ మెన్ మరియు ఆపరేటర్లకు జీతాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి కమిషనర్ జగ్జీవన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖే డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో డ్రైవర్స్ గా పనిచేస్తున్న కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుండి సేవలందిస్తున్నారు. తక్కువ వేతనంతో పనిచేస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరల వలన కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని. జీవో 60,63 ప్రకారం డ్రైవర్స్, వాటర్ మెన్ లకు ఆపరేటర్లకు, ఎలక్ట్రిషన్ మరియు కార్మికులకు వేతనాలు పెంచాలి. జనాభా ప్రాతిపదికన కార్మికుల సంఖ్యను పెంచి కార్మికులపై పని భారం తగ్గించి వారి కుటుంబాలను ఆదుకోవాలని నారాయణఖేడ్ సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. సిఐటియు మున్సి పాల్ యూనియన్ నాయకులు రవి, నాగయ్య ,కుమార్ ,నారాయణ, గోపాల్, ఆదాం, ప్రవీణ్ , అంబయ్య, దిలీప్, సంఘయ్య, తుక్కారాం తదితరులు పాల్గొన్నారు.

## పీఎస్ఎంఎల్ కాలనీలో బోనాల ఊరేగింపు



**సదాశివపేట. జూలై 15 (సిరి న్యూస్):** మంగళవారం నాడు పి ఎస్ ఎం ఎల్ కాలనీలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించడం జరిగింది. మాజీ కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీలోని మహిళలు అమ్మవారికి బోనాలు ఊరేగింపుగా తీసుకెళ్లి మందిరంలో పూజలు నిర్వహించిన అనంతరం నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బోనాల ఊరేగింపు ఆటపాటలతో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తి పాటలతో బోనాలు కనుల పండగగా జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎం ఎల్ కాలనీ మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బీసీల మహా ధర్నాకు తరలిన బీఆర్ఎస్ నాయకులు



**సదాశివపేట . జూలై 15 (సిరి న్యూస్):** సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు సదాశివపేట మండలంలోని ముఖ్య నాయకులు బీసీ మహాధర్నాను విజయవంతం చేయడానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సదాశివపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలు చేసే విషయంలో రేవంత్ రెడ్డి ఆడుతున్న కొత్త నాటకాన్ని బిసి మేధావులు బిసి కులాల వారందరూ గ్రహించాలని 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామని బీసీలను మభ్య పెట్టడం మానుకోవాలని, పార్లమెంటులో రాహుల్ గాంధీ చేత ఒత్తిడి చేసి బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించి, నిజాయితీ చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎక్స్ ఎంపీటీసీ పెద్ద గొల్ల సత్యనారాయణ, ఎంపీటీసీ సంతోష్, మాజీ ఎంపిటిసి శివకుమార్ మండల సీనియర్ నాయకులు యాద గౌడ్, రైతు సమన్వయ కమిటీ రాజు గౌడ్, మాజీ గ్రామ అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గడ్డమీది సత్యనారాయణ మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు నరేష్ గౌడ్ , మాజీ గౌరె కాపరుల సంఘం డైరెక్టర్ నగేష్, బాపూజీ , సంతోష్ గౌడ్, విద్యార్థి విభాగం మండల జనరల్ సెక్రెటరీ అక్షయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా పర్యవేక్షణ జరపాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్



**చేగుంట జులై 15 (సిరి న్యూస్) :** చేగుంట మండలం పులిమామిడి, బోనాల, గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల, లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 9,000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 5,000 గ్రౌండింగ్ అయి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని , మిగిలిన ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనుల త్వరితగతిన గ్రౌండింగ్ చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో, స్పష్టమైన,ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లాను ముందు వరుసలో ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కోరారు. ఒక్కో మునిసిపల్, మండలాల వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. , లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గు పోసి,ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు., అనంతరం ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడి, కేంద్రాలను, తనికి నిర్వహించి,ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు,.ఈ కార్యక్రమం ఎంపీడీవో చిన్న రెడ్డి, ఎంపీవో ప్రశాంత్,మండల అధికారులు,పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా వ్యవసాయ అధికారిగా
# దేవ్ కుమార్ బాధ్యతలు

- జిల్లా కలెక్టర్ ను పూలమొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిసిన దేవ్ కుమార్



**మెదక్ కలెక్టరేట్ జులై15 (సిరి న్యూస్) :** మంగళవారం మెదక్ జిల్లా నూతన జిల్లా వ్యవసాయ అధికారిగా శ్రీ కె .దేవ్ కుమార్ జిల్లా కలెక్టర్ ను కలిసిన అనంతరం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ మాట్లాడుతూ ఇంతకుముందు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆత్మ నాగర్ కర్నూల్ నందు పనిచేసి , బదిలీపై మెదక్ జిల్లా కు రావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు అయినటువంటి రైతు భరోసా రైతు బీమా పీఎం కిసాన్ పంటల నమోదు రుణమాఫీ ఈ వానకాలంలో విత్తనాలు మరియు ఎరువుల సరఫరా మరియు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అమలవుతున్న వివిధ రకాల పథకాలు క్షేత్రస్థాయిలో రైతులకు అందే విధంగా వ్యవసాయ శాఖ ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఇంతకుముందు ఇన్చార్జి జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్ నుండి ఈరోజు జిల్లా వ్యవసాయ అధికారిగా దేవ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు

# అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో నష్టపోయాం

- పనులు చేయించిన మహిళల ఆవేదన




**రామాయంపేట జూలై 15 (సిరి న్యూస్) :** రామాయంపేట పట్టణంలోని అమ్మ ఆదర్శ (మండల ప్రాథమిక ఉర్దపాఠశాల) లో పనులు చేయించిన ఓబీ మహిళలు తాము నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు కాగా నజీమా బేగం, మరో మహిళ నజీమా బేగం కలిసి పాఠశాలలో రెండు ట్యాంకులు నిర్మించడానికి పనులు చేపట్టారు. వాటితో పాటు బెడ్డు పోయించి రింగులు వేయడం జరిగిందని తెలిపారు. పనులు పూర్తఅయ్యే సమయంలో రెండు ట్యాంకులకు మంజూరు రాలేదని కేవలం ఒక ట్యాంకు మాత్రమే నిర్మించాలని గతంలో ఉన్న ఇరిగేషన్ ఏఈ తో పాటు హెచ్ఎం చెప్పడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బయట వడ్డీకి తెచ్చి పనులు చేయిస్తే తమపై కక్షతో ఇలా అడ్డుపడడం మంచిది కాదన్నారు. పాఠశాలలో బాత్రూంలో టైల్స్, విద్యుత్ వైరింగ్ ఫ్యాన్లు చేయించడం జరిగిందన్నారు. తాము నిర్మిస్తే రెండు మం జూరు వస్తాయని మాకు ఇవ్వడం వల్ల ఒక ట్యాంకి మంజూరు వచ్చిందని చెప్పడం బాధాకరమన్నారు. వచ్చిన బిల్లులో కూడా తాము చేసిన పనులకు సరిపడే విధంగా రాలేదని ఈ విషయంలో తాము ఆ డబ్బులను కూడా తీసుకోలేదని ఓబిలు చెప్పారు. మీరు డబ్బులు తీసుకోకుంటే వాపస్ వెళ్తాయని చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిత్తశుద్ధితో పనులు చేస్తే తీర ఇలా అన్యాయం చేయడం సమంజసం కాదని అంటున్నారు. కేవలం ఈ పనులు వారికి అప్పగించకపోవడం వల్లే ఇలా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో మండల విద్యాధికారి శ్రీనివాసును వివరణ అడుగగా ఎస్టిమేట్ ప్రకారం తాము వచ్చిన నిధులను ప్రభుత్వం నుండి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్టిమేట్ వచ్చిన విధంగా బిల్లులు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదని చెప్తున్నారు. ఇది ఏమైనా పనులు చేసిన తమకు అన్యాయం జరిగిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మండలంలోని దాదాపు అన్ని పాఠశాలలో కూడా పనులు చేసిన మహిళలకు సరైన బిల్లులు సమయానికి రాక అవస్థలు పడుతున్నారనే సమాచారం.. ఇప్పుడు ఉన్న ఇరిగేషన్ ఏ ఈ సూర్యకాంత్ ను వివరణ కోరగా నేను రామాయంపేటలో అందుబాటులో లేను నేను తర్వాత చూస్తానని అడిగి తెలుసుకుంటానని చెబుతున్నారు.

# దళితులపై దాడి

- ప్రజావాణిలో ఫిర్యాదు డీడీ విచారణ
- జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇడి,సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి



**శివంపేట. జులై 15 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా. శివంపేట మండలం బిజిలిపూర్ లో దళితుల పై జరిగిన దాడి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇడి,సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి విచారణ చేశారు.డిబిఎఫ్ అధ్వర్యంలో బాధితులు నవిన్ సోమవారం నాడు ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు పిర్యాదు చేయగా విచారణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ అదేశాల మేరకు డిడి విజయలక్ష్మి విచారణ జరిపారు.ముందుగా కిరాణం షాపు యాజమాని ని దాడి వివరాలను తెలుసుకున్నారు.అనంతరం దళిత వాడకు వెళ్ళి బాధితులైన ఆశయ్య,శ్యామల,నవిన్,ప్రవీణ్, ప్రభుల నుండి దాడి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం డిడి విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ నెల 30 న గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

# అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి కల్యాణం



- హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి
- ఘనంగా బోనాలు.. అలరించిన డోలు కళాకారుల విన్యాసాలు

**కౌడిపల్లి జులై 15 (సిరి న్యూస్):** మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామ శివారులో గౌడ సంఘం శ్రీ రేణుక శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం మూడవ రోజు నేత్రపర్వంగా సాగింది వార్షికోత్సవంలో భాగంగా కళ్యాణోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఒగ్గు కళాకారులు కరుణాకర్ నేతృత్వంలో గౌడ సంఘం సభ్యులు కుమ్మరి వారి ఇంటి నుండి గ్రామ ఆధ్వర్యంలో 7 అంతస్తుల బోనం ,ఎరుకల వారి ఇంటి నుండి ఎరుకలి బుట్టి పెద్ద గౌడు ఇంటి వద్ద నుండి ఘటం బాజా భజంత్రీలతో ఘనంగా ఎదుర్కొచ్చి ఆలయం వద్ద పట్టాన్ని వేసి ఎల్లమ్మ తల్లి ,జమదగ్ని ల కళ్యాణం నేత్ర పర్వాంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో భారీగా భక్తులు పాల్గొన్నారు కళ్యాణం అనంతరం ఆలయం వద్ద మహా అన్న దాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఎల్లమ్మ కళ్యాణానికి విచ్చేసిన మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి కల్యాణ ఉత్సవానికి మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఆలేరు జనగామ డోలు వాయిద్య కళాకారులు సుహాసిని రెడ్డికి డోలు చప్పులతో ఘన స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ దంపతులు సుహాసిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

**ఆకట్టుకున్న బోనాలు**

జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళ వారం సాయంత్రం బోనాల ఘట్టం ఆకట్టుకుంది ఒగ్గు పూజారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు అందంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకొని బ్యాండు మేళాలతో డీజే సౌండ్ తో నృత్యాలు చేస్తూ భారీ ఊరేగింపుగా బయలుదేరి ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు మహిళా భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం పోసి నైవేద్యం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్, కమిటీ సభ్యులు పొన్నం మనోహర్ గౌడ్, పెంటా గౌడ్ యాద గౌడ్ రాజు గౌడ్, వీర గౌడ్ ,దశరథ గౌడ్ ,సిహెచ్ మనోహర్ గౌడ్, మధు గౌడ్, రమేష్ గౌడ్ ,రవి గౌడ్ ,శేఖర్ గౌడ్ ,కృష్ణ గౌడ్ ,వీరేష్ గౌడ్ ,గణేష్ గౌడ్, గ్రామ గౌడ సంఘం యువకులు గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుండి భారీగా తరలించిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాలి

- ఇదంతా స్థానిక సంస్థల ఎన్నికల స్టైంట్
- మండల బీఆర్ఎస్ అధ్యక్షులు భక్తుల వీరప్ప



**టేక్మాల్ జులై 15 (సిరి న్యూస్)** : బిసి ప్రజలను మభ్యపెట్టడానికి ఆర్డినెన్స్ విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరపైకి తెచ్చిందన్నారు. ఆచరణలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసి ఇప్పుడు మళ్ళీ ఎన్నికల పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ డ్రామా ఆడుతుందని ఆయన ఆరోపించారు. సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రంలో మంగళవారం పత్రిక విలేకరులతో మండల బీఆర్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి సర్కార్ కు చిత్తశుద్ధి ఉంటే గత 20 నెలలుగా కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు ఒత్తిడి చేయడం లేదు ఎందుకు ఒప్పించలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా పూర్తి స్థాయిలో అమలు చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ పేరుతో బీసీలలో మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. గతంలో చాలా బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పటికీ అవి అమలు కాలేదని, ఏ బిల్లు కైనా రాజ్యాంగపరమైన ఆమోదం లభించినప్పుడే అమల్లోకి వస్తుందనే విషయాన్ని బీసీలు గ్రహించాలని కోరారు. ఇటీవల కాలంలో బీసీల రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ నేతలు అర్థం లేని ప్రకటనలు చేస్తూ బీసీలను గందరగోళానికి గురి చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాజ్యాంగ బద్ధంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు



- సీహెచ్. శ్రీనివాస్ రెడ్డి

**చేగుంట, జులై 15 (సిరి న్యూస్) :** నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలనేది ప్రజా ప్రభుత్వ, సంకల్పం అని సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో, సీఎంఆర్, చెక్కులను 16 మంది లబ్దిదారులకు 5,46,000 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించారు, అనంతరం మండల కేంద్రంలో మాడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు, అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక గురించి స్థానిక తహసిల్దార్ శ్రీకాంత్ ని అడిగి ఎప్పటివరకు, ఇందిరమ్మ లబ్దిదారులకు ఇసుక పంపిణీ చేస్తారని అడిగారు, ఇట్టి విషయంపై స్థానిక తాసిల్దార్ శ్రీకాంత్ త్వరలోనే లబ్దిదారులకు,స్థానిక పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో అందిస్తామని అన్నారు, మండలంలో నూతన ప్రెస్ క్లబ్ కోసం స్థలాన్ని పరిశీలించారు, అనంతరం మీడియా,విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లు మంజూరు చేయగా, ఇంకా అర్హులు ఉంటే మరిన్ని ఇళ్లను తీసుకువస్తానని తెలిపారు. అర్హుల ఎంపికలో అధికారులు పారదర్శకత పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఎంపిక చేయాలని కోరారు. పూర్తి స్థాయి పట్టణ ప్రాంతంగా ఉన్న లబ్దిదారుల,ఎంపిక ప్రక్రియ జాప్యంగా ఉందని అధికారులు మరింత వేగవంతం చేయాలని కోరారు. అర్హత ఉండి ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళారులని నమ్మవద్దని సూచించారు. పసలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వం చేస్తున్న పనులకు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని,అన్నారు, దశాబ్ద కాలంగా అభివృద్ధి నోచుకొని నియోజవకర్గంలో ఒక్కొక్కటిగా అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు

# అనుమతి లేని రెండంతస్తుల భవనం కూల్చివేత

- మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి





**మెదక్ టౌన్ జులై 15 (సిరి న్యూస్) :** మెదక్ పట్టణంలోని ఇంద్రపురి కాలనీలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న రెండంతస్తుల భవనాన్ని మంగళవారం పురపాలక అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా పురపాలక కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధం గా రెండంతస్తుల భవనం నిర్మిస్తున్నారని పలు మార్లు పురపాలక అధికారులు నోటీ సులు అందించిన పట్టించుకోకుండా అలాగే నిర్మించారాని, అందుకే ఎలాంటి అనుమతి లేకపోవడంతో రెండంతస్తుల భవనాన్ని కూల్చివేస్తున్నామన్నారు. మున్సిపల్ అధికారులు ఉదయం భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు ప్రారంభించారు. పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరు అక్రమంగా నిర్మాణాలను నిర్మించొద్దని అలా నిర్మిస్తే వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ కుమార్ పై అత్యంత కిరాతంగా కాల్పులు

## నిందితులను శిక్షించాలని డిమాండ్



**చిన్నశంకరంపేట జులై 15 (సిరి న్యూస్)** : కాంగ్రెస్ యువజన నాయకుడు అనిల్ కుమార్ రాజకీయ హత్య కుట్ర కోణం పూర్తి స్థాయిలో విచారణ జరిపి దుండగులను శిక్షించాలని, హత్యను ఖండిస్తూ కాంగ్రెస్ దళిత సంఘాలు మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, జంగర్ల గోవర్ధన్, మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు బాల్ రాజ్ డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ గంట రాజు మేకల రవి ,బిజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, గొషికే, యోహాన్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు, గడ్డం ప్రభాకర్, టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బంగరిగల్ల, దుర్గయ్య, ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, సీనియర్ నాయకులు, అరికెల ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ హవేలీ ఘణపుర్, మండల అధ్యక్షులు, ఏం సంజీవులు, రవి, రాజు, పుర్ర మహేష్, ఉషన్ గల్ల, బాబయ్య, నాయకులు, బాబు మహేందర్ సుధాకర్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# తల్లీకూతురు అదృశ్యం



**పెద్దశంకరపేట్: జులై 15 (సిరి న్యూస్)** : పీర్ల పండుగ కని స్వగ్రామానికి వచ్చిన మహిళ తన కూతురితో సహా అదృశ్యమైన ఘటన పెద్ద శంకరంపేట కేంద్రంలో చోటుచేసుకుంది.. ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెద్ద శంకరంపేట గ్రామానికి చెందిన చిల్లపల్లి రేణుక భర్త సాయిలు తన కూతురు మయూరి తో కలిసి గ్రామంలో ఆరో తేదీన జరిగిన పీర్ల పండుగ కోసమని శంకరంపేట గ్రామానికి రాగా 9వ తేదీ నాడు తమ పని చేస్తున్న హైదరాబాదుకు ముగ్గురు బయలుదేరి వెళ్లారు.. భర్త సాయిలు అత్తయిన బండారు భూదెమ్మ కు ఫోన్ చేసి మీ కూతురు రేణుక పాప మయూరి ఇద్దరు కనబడటం లేదని తెలుపగా కూతురు రేణుక మనవరాలు మయూరి కోసం అత్త బూదెమ్మ తనకు తెలిసిన వారి దగ్గర చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికినా ఎలాంటి సమాచారం లభించకపోవ డంతో మంగళవారం పెద్ద శంకరంపేట పోలీసులను ఆశ్రయించిందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పేట ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు...

# భూ వివాదంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**శివంపేట్ జులై 15 (సిరి న్యూస్)** : మెదక్ జిల్లా శివంపేట మండలం, దొంతి గ్రామంలో సోమవారం భూ వివాదం ఘర్షణలో దాడి చేసిన వ్యక్తిపై పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేసిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దొంతి గ్రామానికి చెందిన జంగం స్వామికి సంబంధించిన భూమిని అదే గ్రామానికి చెందిన బనగారి శ్రీనివాస్ కబ్జా చేసి పొలంలో నాటు వేస్తున్నారని బాధితులు స్వామి ఆరోపించారు. శ్రీనివాస్ని నా పొలంలో ఎందుకు నాటు వేశారని ప్రశ్నించుగా జంగం స్వామిని కులం పేరుతో దూషించి కర్రలతో దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలయ్యారు. బాధితుడు జంగం స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బనగారి శ్రీనివాస్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుకర్ రెడ్డి తెలపడం జరిగింది.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

- **తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా**

**శివంపేట్ జులై 15 (సిరి న్యూస్)** : శివంపేట్ మండల కేంద్రంలోని చిన్న గొట్టి ముక్కల గ్రామంలో మోసిన అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త స్థానిక గ్రామస్తుల ద్వారా కుటుంబానికి వారి సొంత నిధుల నుండి 5000.వేల రూపాయల ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందజేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, మాజీ ఎంపిటిసి నర్సింగరావు , పట్నం శ్రీనివాస్, షేక్ బషీర్, వడ్ల పాపయ్య చారి, గౌస్, జాంగిర్, సలీం, మణి గౌడ్, పట్నం రాహుల్, శివకుమార్, అఫ్రోజ్, దినేష్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ సొసైటీగా శివంపేట పీఏసీఎస్ ఎంపిక

- ప్రోత్సాహకంగా రూ. 316000ల చెక్కును చైర్మన్ కు అందజేత



**శివంపేట్ జూలై 15 (సిరి న్యూస్)** : హైదరాబాదులో ని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర ఎఫ్ పి ఓ ప్రోగ్రాంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శివంపేట్ ప్రాథమిక సహకార సంఘానికి 316000 లు చెక్కును తెలంగాణ రాష్ట్ర టెస్ట్ క్యాప్ చైర్మన్ రవీందర్ రావు చేతుల మీదుగా శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ కోపరేటివ్ యూనియన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, హత్నూర పిఎసిఎస్ చైర్మన్ దుర్గా రెడ్డి, సోమక్కపేట్ పిఎసిఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, తూప్రాన్ పిఎసిఎస్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయ డిప్యూటీ సీఈవోగా గీత బాధ్యతలు



**మెదక్ కలెక్టరేట్ జులై 15 (సిరి న్యూస్)**: జిల్లా కలెక్టర్ ను పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిసిన గీత మంగళవారం మెదక్ జిల్లా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా గీత జిల్లా కలెక్టర్ ను కలిసిన అనంతరం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా మెప్మా పీడీగా పనిచేసి గీత బదిలీపై డిప్యూటీ సీఈఓ గా మెదక్ జిల్లా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించామని తెలిపారు.. జిల్లా పరిషత్ కార్యకలాపాలను జడ్పీ సీఈఓ గారి సూచనలు సలహాలు పాటిస్తూ ప్రణాళిక బద్ధంగా విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# కరెంట్ షాక్ తో జూనియర్ అసిస్టెంట్ మృతి



**చేగుంట జులై 15,సిరి న్యూస్)**: చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన మారిపల్లి శ్రీనివాస్ (38) తన సొంత వ్యవసాయ పొలం వద్ద, వరి నాట్లు వేస్తున్న సందర్భంగా, బోరు మోటర్ నడవకపోవడంతో, తాను స్టాటర్ రిపేర్ చేస్తుండగా, అకస్మాత్తుగా కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడ మృతి చెందాడు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి, సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు., మారిపల్లి శ్రీనివాస్ ప్రస్తుతం తుఫాన్ ఆర్డిఓ కార్యాలయంలో లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీనివాస్ మరణంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.





# నాణ్యతతో ఇంటి నిర్మాణం చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట టౌన్, జూలై 15 (సిరి న్యూస్)** ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ఇంటి నిర్మాణ పనులు పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ హైమావతి కోరారు. మంగళ వారం ఉదయం సిద్దిపేట ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జనగాం నియోజక వర్గం పరిధిలోని జిల్లాలోని నాలుగు మండ లాల్లోని లబ్ధి దారులకు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మండలాల వారీగా లబ్ధిదారులకు కలెక్టర్ పంపిణి చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, అందరికీ సొంత ఇల్లు అనేది గౌరవ సూచికమని, ఈ సువర్ణ అవకాశాన్ని లబ్ధిదారులు సద్విని యోగం చేసుకొని, వచ్చే ముహూర్తం లోగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించా లన్నారు. నిర్మాణం కొరకు అరవై గజాలు లోపు స్థలం ఉండాలని, ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలన్నారు. ఇల్లు మంజూరు అయినా ఆర్థిక స్తోమత లేని నిరూపేద లబ్ధిదారులకు ఎస్.హెచ్.జి ల ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఇసుక సమస్యలు తలెత్తకుండా స్థానిక మండలంలోని తహసీల్దార్, యంపిడిఓ ల ద్వారా ఎనిమిది ట్రిప్పుల ఇసుక అనుమతులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, నిర్మాణ స్థాయిని బట్టి లబ్ధి దారులకు స్లిప్ ఇచ్చిన రోజే ఇసుకను లబ్ధి దారులు కచ్చితంగా తెచ్చుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, హౌసింగ్ పిడి దామోదర్ రావు, ఆయా మండలాల సంబంధిత అధికారులు, లబ్ధి దారులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి, జూలై 15 (సిరి న్యూస్)** కోహెడ మండలంలో అతి త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ కె. హైమా వతి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారు లకు దిశ నిర్దేశం చేశారు. మండల కేంద్రం లో భారీ సభ నిర్వహించను న్నట్లు, అందులో స్టీల్ బ్యాంక్ ప్రారంభం, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ, ఇతరత్ర కార్యక్రమాలు నిర్వహ ణకు స్టేజ్,వివిఐపి గ్యాలరీ ఏర్పాటు, వీఐపీ పార్కింగ్, సాధారణ పౌరుల వాహ నాల పార్కింగ్, బారికేడ్ల ఏర్పాటు ప్రతిదీ ఒక ప్రణాళిక ప్రకారం ఎక్కడ కూడా నిబంధనలు అతిక్రమించకుండా అన్ని ఏర్పాట్లు చెయ్యాలని ఏజెన్సీ కి తెలిపారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనకు సంబంధించిన



హెలిప్యాడ్ కోసం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల లోని మైదానం లో తాత్కాలిక హెలిప్యాడ్ ఏర్పాటు చెయ్యాలని అర్ అండ్ బి అధికా రులు క్షేత్ర స్థాయిలో దిశ నిర్దేశం చేశారు.

# ఇన్‌చార్జి ఎంపీడీవోగా సయ్యద్ గఫూర్ ఖాద్రి

**దౌల్తాబాద్, జూలై 15(సిరి న్యూస్) :** దౌల్తాబాద్ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన వెంకట లక్ష్మమ్మ మెదక్ జిల్లాకు బదిలీ అయ్యారు. దౌల్తాబాద్ ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికా రిగా మండల పంచాయతీ అధికారి సయ్యద్ గఫూర్ ఖాద్రి అదనపు బాధ్యతలు స్వీకరించారు.



# నిబంధనల మేరకే ఇందిరమ్మ ఇళ్లు



**పటాన్ చెరువు, జూలై 15 (సిరి న్యూస్) :** చిట్కుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం లో నిబంధనల మేరకు గృహ నిర్మాణం చేయాలని ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి అన్నారు. మంగళ వారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలను అయన అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశం మేరకు పనులు పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఇస్నాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీహరి తో పాటు హౌసింగ్ ఏఈ నందిని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్ఆర్సిపి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి

- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి సీహెచ్. శ్రీనివాస్ రెడ్డి

**సిద్దిపేట ప్రతినిధి, జూలై 15 (సిరి న్యూస్)** ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని దుబ్బాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దుబ్బాక నియో జకవర్గ పరిధిలోని తోగుట మండల కేంద్ర పరిధిలోని పి ఆర్ గెస్ట్ హౌస్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, పాగాల కొండల్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.



# వృత్తిపట్ల నిబద్ధతను కలిగి ఉండాలి

- గజ్వేల్ ఏసీపీ నర్సింలు
- బదిలీపై వెళ్ళిన ఎస్సైల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఏసీపీ సీఐ లతీఫ్



**దౌల్తాబాద్,జూలై 15(సిరి న్యూస్) :** పోలీసులు వృత్తి పట్ల నిబద్ధతను కలిగి ఉండి విధులను సమర్థవంతంగా నిర్వర్తించడంలో కీలక పాత్ర పోషించాలని గజ్వేల్ ఏసీపీ నర్సింలు అన్నారు.మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో దౌల్తాబాద్ ఎస్సై శ్రీరాం ప్రేమ్ దీప్, రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి గజ్వేల్ బదిలీ పై వెళ్లగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వ సాధారణమని ఎక్కడ పని చేసిన నిబద్ధతతో నిజాయితీగా పనిచేయాలన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దౌల్తాబాద్ ఎస్సై గంగధర అరుణ్ కుమార్,రాయపోల్ ఎస్సై మానస లను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు తొగుట సిఐ లతీఫ్ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రత ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి




- సిగాచి యాజమాన్యం నిర్లక్ష్యంతోనే పరిశ్రమలో ఘోర ప్రమాదం
- 55 మంది కార్మికులు మృత్యువాత
- మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ. కోటి నష్టపరిహారం ఇవ్వాలి
- సిగాచి పరిశ్రమ యాజమాన్యం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్
- కలెక్టరేట్ ముందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 15 (సిరి న్యూస్) :** పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, సిగాచి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఘోర ప్రమాదం జరిగి 55 మంది కార్మికులు మృత్యువాత పడ్డారని, పరిశ్రమ యాజమాన్యాన్ని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి 50 లక్షలు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అధ్యక్షతన సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా జరిగింది.. అనంతరం కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్ హాజరై మాట్లాడుతూ... సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో 55 మంది కార్మికులు మృత్యువాత పడి15 రోజులు దాటినా నేటికీ పరిశ్రమ యాజమాన్యం ను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. యాజమాన్యంతో ప్రభుత్వానికి ఏమైనా లాలుచి ఉందా అని అన్నారు.. పరిశ్రమలో ప్రమాదాలకు యాజమాన్యాలదే బాధ్యత అని అన్నారు. యాజమాన్యాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుకూలమైన విధానాలు తేవడంతో ప్రమాదాలు జరగడానికి కారణం అవుతున్నాయని అన్నారు. పరిశ్రమలను తనిఖీలు చేయవలసిన ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు యాజమాన్యాలు ఇచ్చే మాముళ్ళ మత్తులో మునిగి తేలాడుతున్నారని అన్నారు. వీళ్లకు కార్మికుల ప్రాణాలు అంటే లెక్క లేదని అన్నారు.. కార్మిక భద్రత పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు.. సిగాచి పరిశ్రమ జరిగిన దుర్ఘటన చూసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని అన్నారు. లేని పక్షంలో కార్మికుల పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. సిగాచి పరిశ్రమ ప్రమాదంలో మృతిచెందిన కార్మిక కుటుంబాలకు కోటి, గాయపడ్డ క్షతగాత్రులకు 50 లక్షలు రూపాయలు ఇవ్వాలని, సిగాచి యాజమాన్యం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ప్రమాదానికి కారణమైన ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు సురేష్ సందీప్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# వైభవంగా బోనాల ఉత్సవం

- పలారం బండి ఊరేగింపు
- కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



**పటాన్ చెరువు, జూలై 15 (సిరి న్యూస్) :** పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారం మండలం లోని రాళ్లకత్వ గ్రామం, పటాన్ చెరువు మండలం పాటి గ్రామాలలో ఏర్పాటు చేసిన పలారం బండి ఉత్సవాలలో పాల్గొన్న ఎం డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి ప్రిథ్వీరాజ్. ఈ సందర్భంగా ఆయన పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. గ్రామస్తులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, తెలంగాణలో బోనాలు భక్తి, శ్రద్ధ, సమైక్యతకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ప్రజలు తమ గ్రామ దేవతల పట్ల ఉన్న విశ్వాసాన్ని ఈ పండుగలో వ్యక్తపరుస్తారన్నారు. ఇది మన సంప్రదాయాలకు గుర్తింపు కలిగించే పండుగ. ఇలాంటి వేడుకలు మన సంస్కృతి విలువలను, గ్రామీణ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమం లో మధుసూదన్ తో పాటు, పలువురు ఎం డి ఆర్ ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**పటాన్ చెరువు, జూలై 15 (సిరి న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనిల్ కుమార్ అనే వ్యక్తి నిన్ను ఉదయం మరణించాలని పటాన్చెరు ఎస్సై శ్రీశైలం తెలిపారు. ఈ ప్రమాదము 11.07.2025 నాడు ఉదయం 09:45 గంటల సమయంలో జరిగిందన్నారు. ఒక మగ వ్యక్తి సుమారు వయస్సు: 35-40 మధ్య ఉంటుందన్నారు. అతను పటాన్ చెరు బస్సు స్టాండ్ వద్ద NH 65 రోడ్డు దాటుచుండగా సంగారెడ్డి నుండి పటాన్ చెరు వైపుకు వెళ్తున్న మోటార్ సైకిల్ TG 15 C 0448 గల దానిని నడుపుతున్న వ్యక్తి అతివేగంగా, అజాగ్రత్తంగా నడుపుతూ, రోడ్డు దాతుతున్న అనిల్ కుమార్ కి ఢీకొట్టగా అతను కింద పడిపోయాడన్నారు. అతని కుడి కాలుకి తీవ్ర రక్త గాయం అయిందన్నారు. గాయపడిన వ్యక్తిని మొదట పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. అతనిని చేర్పించేటప్పుడు అతని వివరాలు అడుగగా అనిల్ కుమార్, నివాసము: ఒంగోలు అని మాత్రమే తెలిపారన్నారు. తరువాత మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రి లో చేర్పించినట్లు తెలిపారు. అతను చికిత్స పొందుతూ తేది,14.07.2025 నాడు ఉదయం 6:00 గంటలకు చనిపోయాడన్నారు. అతని వివరాలు పూర్తిగా తెలియడం లేదన్నారు.. అతని సంబందీకులు ఎవరైనా ఉన్నట్లయితే పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో లేక 8712583453 ఫోన్ నెంబర్ కి సంప్రదించాలని ఎస్. ఐ. శ్రీశైలం తెలిపారు.

# మృతుడి కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి
- ఫీల్డ్ అసిస్టెంట్ లపై అధికారుల ఒత్తిళ్లు ఆపాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్




**ఝరాసంగం, జులై 15 ( సిరి న్యూస్) :** ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలల వేతనాలు రాకపోవడం,అధికారుల ఒత్తిళ్లు వలన పొంగిపోయి చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్ మండల పరిధిలోని చిలపల్లి చనిపోయినటువంటి ఫీల్డ్ అసిస్టెంట్ శివన్న కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంపిడిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బి. రామ చ oదర్, ఎ o. న ర్సిములు మాట్లాడుతూ.. మూడు నెలల జీతాలు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో కుటుంబారంగా ఒత్తిడికి లోనై చనిపోయినటువంటి శివన్న కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో కీలకంగా పనులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు అంటే ప్రభుత్వానికి లెక్క లేదా అని ప్రశ్నించారు. 20 సంవత్సరాలుగా వారి జీవితకాలమంతా ప్రభుత్వానికి ఊడిగం చేసిన నెల నెల జీతాలు ఇవ్వకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ లపై పని చేయండి జీతం అడగకండి అని చెప్పడం దుర్మార్గమైనటువంటిదని, అధికారులు విచ్చలవిడిగా మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, మూడు నెలల బకాయి వేతనాలను ఇవ్వాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు ఈశ్వర్,సంజీవ్,ప్రభాకర్, తాజుద్దీన్,నవీన్ తేజ, సిద్దప్ప,రాజన్న, నరసింహులు,చక్రపాణి,వేణుగోపాల్,షరీఫ్ మొగులయ్య,రాణమ్మ, రాజేందర్, అనిల్, రాజు, వసంత్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీకల్లును నిరోధించేందుకు చర్యలు



- గుమ్మడిదల, నల్లవల్లి కల్లు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

**గుమ్మడిదల జులై 15 (సిరి న్యూస్):** కల్లు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ దాడులు చేశారు. మంగళవారం మండల కేంద్రమైన గుమ్మడిదలతో పాటు నల్లవల్లి గ్రామంలో ఎక్సైజ్ శాఖ అధికారులు కల్లు దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాలలో అమ్ముతున్న కల్లును శాంపిల్ తీసుకోవడం జరిగింది. గ్రామాలలో కల్తీ కల్లు నిరోధించేందుకు తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ శాఖ ఎస్సై లు రాములు, అనంతరెడ్డి తెలిపారు, కల్తీ కల్లు అని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి గ్రామంలో కల్తీ కల్లు నిరోధించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కల్లు దుకాణంలో శాంపిల్ సేకరించి ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని వచ్చిన ఫలితం ఆధారంగా కల్లు కల్తీ అని తేలుతే దుకాణాల లైసెన్ రద్దు చేస్తామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**కల్లు దుకాణాలపై చర్యలు తీసుకునేనా!**

గ్రామాలలో అమ్ముతున్న కల్లు దుకాణాలపై అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అన్న విషయం ప్రశ్నార్థకమేనని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రతి గ్రామంలో అమ్మే కల్లు కల్తీ కల్లు అన్న విషయం అధికారులకు కూడా తెలిసినప్పటికీ తాత్కాలిక దాడులు మాత్రమే నని పలువురు ఆరోపిస్తున్నారు.

# గుమ్మడిదలలో ఎల్లమ్మతల్లి బోనాలు



**గుమ్మడిదల జులై 15 (సిరి న్యూస్) :** తెలంగాణ సంప్రదాయ పద్ధతులలో భాగంగా ఆషాడ మాసంను పురస్కరించుకొని ఎల్లమ్మ తల్లికి మహిళలు బోనాలను సమర్పించారు. పురపాలక సంఘం గుమ్మడిదలలోని ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఉదయం నుండే పండుగ వాతావరణం ఏర్పడింది. గ్రామంలోని మహిళలంతా ఆలయం వద్దకు ఉదయం చేరుకొని అక్కడ అందంగా అలంకరించిన బోనాలను తలపై ధరించింది అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగి మొక్కులను సమర్పించుకున్నారు. అంతకు ముందు గ్రామంలో అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయం చుట్టూ తిప్పినారు. మొదటి బహుమతిగా కుందు గారి నరసింహారెడ్డి, రెండో బహుమతి కాలకంటి లక్ష్మారెడ్డి, మూడో బహుమతి కురుమ సంఘం, నాలుగో బహుమతి దాసరి భాషయ్య, ఐదో బహుమతి సరెడ్డి గారి నర్సారెడ్డి లకు గ్రామ రైతు సంఘం తరపున బహుమతులను అందజేశారు. పోతరాజుల విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. గ్రామస్తులు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పురపాలక సంఘం మరియు దేవాలయ కమిటీ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు



**సదాశివపేట. జూలై 15.(సిరి న్యూస్) :** సదాశివపేటలోని రజక సంఘం ఆధ్వర్యంలో పంచలింగాల హనుమాన్ సమక్షంలో బోనాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. 108 బోనాలతో మహిళలు ఊరేగింపుగా బయలుదేరి, యువత యువకులు డప్పు మేళాల మధ్యన పోతురాజుల ఆటలతో అమ్మవారి పాటలతో చిందులు వేస్తూ ఘనంగా ఊరేగింపును ప్రారంభించడం జరిగింది. రజకకేరి పెద్దమ్మ మందిరం నుండి దుర్గమ్మ మందిరం వరకు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి చింతా అరుణ, కమిషనర్ ఉమా, మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, పట్లలో గోవర్దన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ మల్లేశం ఈ ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది ,మహిళలు, యువకులు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చేయాలి

- బీసీ మహాధర్నకు తరలిన జిన్నారం మండల బీఆర్ఎస్ నాయకులు



**జిన్నారం (సిరి న్యూస్) :** బీసీ లకు అధికారికంగా 42 శాతం బీసీ డిక్లరేషన్ ప్రకటించాలని పటాన్ చెరు నియోజకవర్గం ఇంచార్జి ఆధార్ష్ రెడ్డి ఆదేశాల మేరకు జిన్నారం మండల చుట్టుపక్కల గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిసి మహా ధర్నకు ఇదిరా పార్క్ కు తరలి వెళ్లారు.. టిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ మండలం అధ్యక్షులు నాయికోటి రాజేష్,జనార్ధన్ మోహన్,శ్రీధర్ గౌడ్ రామకృష్ణ,రవీందర్, పెంటేష్ సతీష్, బండి శ్రీకాంత్ గౌడ్ నాగేష్,దేవేందర్, వేణు,, నిఖిల్, గౌడ్ వెంకటేష్, భ్రమందర్ గౌడ్, అంజి రెడ్డి, బిక్షపతి, గణేష్,రాజ్ కుమార్,శ్రీనివాస్, రమేష్, పాపయ్య, అనిల్ పాల్గొన్నారు.

# విజిలెన్స్ దాడులు

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**నారాయణఖేడ్ జులై 15 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలోని ఏఎస్‌నగర్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు ఓ గోదాంలో దొంగ చాటుగా అక్రమంగా దాచి ఉంచిన 60 బస్తాల పిడిఎఫ్ రేషన్ బియ్యం పట్టుకున్న విజిలెన్స్ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు. తెలిపిన సమాచారం మేరకు అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బి య్యంపై దాడులు నిర్వహించగా (40 క్వింటాళ్లు) రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న మన్నారు. ఇదే సమయంలో రేషన్ బియ్యం రవాణాలో ఉపయోగించిన 5 ఎక్సెల్ వాహనాలు, ఒక బైక్ ను బియ్యాన్ని నిలువ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు విజిలెన్స్ డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేత

**జిన్నారం, (సిరి న్యూస్):**

గడ్డపోతారం మున్సిపాలిటీ అలీనగర్ గ్రామ పరిధిలోని 27 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తాసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ మున్సిపాలిటీ అధికారులు జెసిబి సహాయంతో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలని చూస్తే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు





Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.